# ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించడం లేదు!



కరీంనగర్, ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే): ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికారులు అధికార పార్టీకి వంత పాడుతున్నారు అని మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఆరోపించారు. మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్, కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశంలో సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ మేము ముందు నుంచే చెప్పుతూనే ఉన్నాం అనారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ నా పై అక్రమంగా కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. నామినేషన్ సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై ఇంకా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిగా మార్పులు చేసి అన్యాయం చేశారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఓటరు వివరాలు బహిర్గతం చేస్తున్నారని పూర్తి ఆధారాలతో బట్టబయలు చేసిన మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్.కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటరు వివరాలను బహిర్గతం చేసే %జఅతీఎశ్రీ.ఛశీ% అనధికార వెబ్‌సైట్‌పై భారత ఎన్నికల సంఘం కు సర్దార్ రవీందర్ సింగ్ ఫిర్యాదు చేశారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 21 ప్రకారం గోప్యతా చట్టాలు మరియు ఎన్నికల డేటా భద్రతను తీవ్రంగా ఉల్లంఘించడాన్ని www.vnrmlc.com అనే వెబ్‌సైట్, వారి పేరు మరియు మొబైల్ నంబర్‌ని ఉపయోగించి గ్రాడ్యుయేట్ ఓటరు వివరాలను వెతకడానికి వినియోగదారులను చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ వెబ్‌సైట్ ఎన్నికల సంఘం రికార్డుల నుండి అనధికారిక డేటాను ఉపయోగిస్తున్నట్లు కనిపిస్తున్నందున ఈ వెబ్‌సైట్ అనేక రకాల ఆందోళనలు మరియు ప్రమాదాలను పెంచుతుందని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న పూర్తి ఓటరు వివరాలు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వెబ్సైట్ లో ఏలా పొందుపరచారని ప్రశ్నించారు. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ రాజ్యాంగ నిబంధలను పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటరు జాబితాను అధికారులు ఏ విధంగా అనధికార వెబ్సైట్ కు అందించారో వివరించాలని ధ్వజమెత్తారు.ఇది సున్నితమైన ఓటరు వివరాలను బహిర్గతం చేస్తుంది,గుర్తింపు చౌర్యం, ఎన్నికల మోసం మరియు రాజకీయ ప్రయోజనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదానికి దారి తీస్తుందని మండిపడ్డారు.ఈ వెబ్‌సైట్ మహిళా ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని వారి వయస్సు, మొబైల్ నంబర్, చిరునామా మరియు వృత్తితో పాటు తప్పుడు వ్యక్తుల చేతిలోకి వస్తే విషాదకరమైన పరిణామాలను కలిగి ఉంటుంది, వెబ్‌సైట్ ఈసిఐ లేదా సీఈఓ తెలంగాణ నుండి ఎటువంటి అధికారిక ప్రమాణీకరణ లేదా అధికారాన్ని పేర్కొనలేదని అన్నారు. ఇది డేటా ఉల్లంఘనలు మరియు సైబర్ మోసాల యొక్క భారీ ప్రమాదం, ఇది తెలంగాణలోని వేలాది మంది ఓటర్లను ప్రభావితం చేస్తుంది అన్నారు. ఇలా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోతే ఎన్నికల ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ఇష్టమొచ్చినట్లు ఏకగ్రీవంగా ఎన్నిక చేయండి అంటూ సర్దార్ రవీందర్ సింగ్ మండిపడ్డారు.ఇవి గాంధి భవన్ ఎన్నికల లేక భారతీయ ఎన్నికల కమిషన్ నిర్వహించే ఎన్నికల అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారుల ప్రమేయం వల్లే ఓటరు జాబితా వివరాలు లిక్ అయ్యిందని ప్రశ్నించారు. లంచం తీసుకొని వ్యవహిస్తున్న అధికారులు గాంధి భవన్ లో కుర్చీ వేసుకొని కూర్చొని ఎన్నికల జరపండి అంటూ మండిపడ్డారు.ఇలాంటి అక్రమాలు ,అన్యాయాలు చేసేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు.ఎన్ని సార్లు కేసులు పెట్టిన ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఎన్నికల కమిషనర్ అధికారిని వెంటనే మార్చాలని కోరారు. www.vnrmic.com యొక్కచట్టబద్ధతను పరిశోధించండి మరియు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని అన్నారు.వెబ్‌సైట్ చట్టవిరుద్ధంగా ఓటరు డేటాను యాక్సెస్ చేసి షేర్ చేస్తుంటే దాన్ని షట్ డౌన్ చేయండి లేదా బ్లాక్ చేయండినీ అన్నారు. వ్యక్తిగత సమాచారానికి అనధికారిక యాక్సెస్ కోసం ఐటీ చట్టం,2000 కింద కేసు నమోదు చేయలని డిమాండ్ చేశారు.ఓటర్ల గోప్యతను కాపాడేందుకు మరియు ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై సత్వర విచారణ జరిపించి క్రిమినల్ కేసులు పెట్టాలనికోరుతున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో న్యాయవాదులు సుంకె దేవకిషన్, మురళీ, లింగంపల్లి నాగరాజు, శరత్ చందర్ రావు, వినయ్, రాజ్ కుమార్,వేముల సందీప్, రమేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌పై అసత్య ప్రచారాలు చేసే వారి పై కేసులు నమోదు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### అసత్య ప్రచారాల నేపథ్యంలో పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ముస్తాబాద్ /రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే ప్రతినిధి/మెంగని రాజు ఫిబ్రవరి,19: సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వ్యక్తిత్వాన్నికి మచ్చ తెచ్చేలా అసత్య ప్రచారాలు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పై వివిధ కేసులు ఉన్నట్లుగా సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, తనపై ఎటువంటి కేసులు లేవని, తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సామాజిక మాధ్యమాలు పోస్ట్ చేస్తున్న వారి పై, అసత్యాలను ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటానని , ఇప్పటికే కొంత మంది పై కేసులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అసత్య ఆరోపణలు, కట్టుకథల ఆదారంగా మీడియా సామాజిక మాధ్యమాలలో వార్తలను ప్రచారం చేయవద్దని అనవసరంగా కేసులలో ఇరుక్కోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## పట్టభద్రులు ఎమ్మెల్సీగా సిఅంజిరెడ్డిని గెలిపించాలి

### పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజి రెడ్డి కూతురు సుచిత్ర

వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 20 హుస్నాబాద్ ప్రతి నిధి సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ అంజిరెడ్డి కూతురు సుచిత్ర ఈరోజు పట్టణంలోనిపలు ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులను, బార్ అసోసియేషన్ అడ్వకేట్లను కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవా కార్యక్రమాలు ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్, షూస్ అందజేశారని, నిరుద్యోగ యువతకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యోగ కల్పనా అవకాశాలు, వారి సొంత కాళ్లపై నిలబడేటట్లు మహిళలకు కుట్టు మిషన్లు వివిధ సౌకర్యాలు కల్పించారని,చాలామంది ఆటో డ్రైవర్లకు వారి కుటుంబ భద్రత కోసం ఇన్సూరెన్స్ వర్తించేలా ప్రీమియం చెల్లించారని, కోవిడ్ సమయంలో ప్రజలకు ఉచితంగా శానిటైజర్స్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు పంపిణీ చేశారని, ప్రైవేటు ఉద్యోగులకు ఇన్సూరెన్స్ వర్తించేలా కృషి చేస్తారని, విపక్షాలు కేవలం ఎన్నికల కోసమే గత సంవత్సరం నుండి ఎన్నికల ప్రచారం చేస్తున్నారని, ప్రశ్నించే గొంతుకగా సి. అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత గా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు విలాసాగరం మురళి మోహన్, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గురల లక్ష్మారెడ్డి,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీమతి తోట స్వరూప, SC మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి బత్తుల శంకర్ బాబు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు భూక్య సంపత్, నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి రాయికుంట చందు, ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య,భోగ మహేష్,గాదాసు రాంప్రసాద్,కార్యదర్శి వేల్పుల నాగార్జున, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెందోటా భూషంకర్,అనంతస్వామి, విద్యాసాగర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పోలోజు రాజేందర్ సీనియర్ భాజపా గుత్తికొండ విద్యాసాగర్, అనంతస్వామి ఎర్రోజు సాయికృష్ణ,పోలోజు రవీందర్ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-19వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాలకు చెందిన అనవేన కనకమ్మ ఇటీవల వారం రోజుల క్రితం మరణించగా వారిది బీద కుటుంబం కావడంతో సీతారామ సేవా సమితి వారిని సంప్రదించగా వెంటనే స్పందించి దశదిన కార్యక్రమానికి క్రీ" శే" కనకమ్మ భర్త అణవేన పోచాలు కు రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతారామ సేవ కమిటీ సభ్యులు, పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ఉస్తెం లక్ష్మీనారాయణ ఉమ కంకణాల కరుణాకర్ లాస్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

ముస్తాబాద్ /రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే ప్రతినిధి/మెంగని రాజు /ఫిబ్రవరి,19: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో డా. చిగురు ఆదిమలన్ బాబా స్థాపించిన ఛత్రపతి శివాజీ సేనా నూతన కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల మరియు సనాతన హిందూ బంధువులందరి సమక్షంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా, శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ సేనా అధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ సేనాను స్థాపించి, శివాజీ విగ్రహా ప్రతిష్టాపన కోసం విగ్రహ దాతగా మరియు హిందు బంధువులందరిని ఏకం చేసి, సనాతన హిందూ ధర్మరక్షణకు పునః ప్రతిష్టాపన చేసిన డా.చిగురు ఆదిమలన్ బాబాకు కొండాపూర్ గ్రామప్రజల తరుపున మరియు సేనా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ సేనా ఉపాధ్యక్షులు గుడికందుల మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పెద్దూరి శ్రవణ్ గౌడ్, కోశాధికారి సర్దానీ నందం, ఆర్గనైజర్ సుతారి భగత్, కో-ఆర్గనైజర్ గంధం అజయ్, గౌరవ సలహా దారులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి గారు అదేవిధంగా నిమ్మ రాజీ రెడ్డి, గణాధి నందం, నారోజూ రాజు,దాసోజీ రాజు,జై పాల్ రెడ్డి, కృష్ణా గౌడ్,నారోజు చారి, వట్టిమల్ల రాజేశం, మాదాస్ భూమయ్య, ఐనేని బాల్ రెడ్డి,కనిమేని శ్రీనివాస్ రెడ్డి,నిమ్మ మాధవ రెడ్డి, నిమ్మ దేవి రెడ్డి , గంత రాజు , గౌరీ సురేష్ సర్ధాని రమేష్, క్యారం మనోహర్, గుడికంధుల భాస్కర్ రెడ్డి, సర్ధని నవీన్,న్యాలం అజయ్ గౌడ్, వన్మ భరత్,వెంకటి సంజీవ్ మరియు గ్రామ ప్రజలు మంద బాల్ రెడ్డి, గుడికందుల పాపిరెడ్డి,బొంత నారాయణ, గంత రాజు, మర్వాడి గంగరాజు, వంగ మోహన్ రెడ్డి,సర్దని కిషన్, సర్ధని బాలరాజు, నరేష్ గౌడ్ ,ముదపల్లి రాజు, శనిగారం కిషన్,పెంద్యాల నారాయణ రెడ్డి, ఎక్కల దేవి సాయి, ఎక్కలదేవి మహేష్ బండి ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి అండగా పూర్వ విద్యార్థులు



రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 19 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక యూనియన్ బ్యాంక్ ఆవరణంలో నివాసముంటున్న భూపతి అప్పలరాజు వాళ్ల తండ్రి భూపతి రాము ఈ నెల 11న గుండె నొప్పితో మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు చైతన్య హై స్కూల్లో 2005-06 పదవ తరగతి చదివిన స్నేహితులు అందరూ కలిసి వారి తండ్రి కి ఆత్మ శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అదేవిధంగా ఆ కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి అని అనుకున్నారు. స్నేహమంటే స్నేహితుని కుటుంబానికి అండదండలుగా అందజేస్తూ ఆపదలు తొలగించేవాడే నిజమైన స్నేహితుడు అని చాటి చెప్పడానికి ఇదొక వరంగా ఆ స్నేహితులు భావించారు. స్నేహితులు ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమ తో పాటు చదువుకున్న మిత్రులందరికీ కలుపుకొని ఆ కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు.భవిష్యత్తులో ఎ విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి ధైర్యాన్ని ఆ స్నేహితులు కల్పించారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి-19వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపాలిటీ చత్రపతి శివాజీ మహారాజ్ యువసేన చత్రపతి శివాజీ అధ్యక్షులు ఎనగందుల సతీష్ ఆధ్వర్యంలో శివాజీ మూడు వందల తొంభై ఐదవ జయంతి వేడుకలను పూసాల రోడ్ లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ పూసాల రోడ్డును చత్రపతి శివాజీనగర్ గా నామకరణం చేస్తూ, ఆ స్థలములో హిందూ బంధువులు అందరూ హిందూ టైగర్ చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు అన్ని పార్టీలకు అతీతంగా సహకరించాలని అందరిని కోరడం జరిగింది.



## వాయిస్ టుడే వార్త కథనానికి స్పందించిన పురపాలక అధికారులు



వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 20 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘ పరిధిలోని గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద చుట్టూ నూతనంగా సుందరీకరణ ఏర్పాటు చేశారు. నిన్నటి రోజున గాంధీ విగ్రహం వద్ద చెత్తాచెదారం పట్టించుకోని పురపాలక సంఘం అధికారులు అని వాయిస్ టుడే పత్రికలోవార్త ప్రసారం చేయగా పురపాలక సంఘం అధికారులు స్పందించి గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ఫౌంటెన్ లోని మురుగునీటిని చెత్తాచెదారాన్ని పరిశుభ్రం చేశారు. వార్త చూసిన వెంటనే మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ స్పందించి సంబంధిత అధికారులను అక్కడికి పంపించి పురపాలక సంఘ కార్మికులతో గాంధీ విగ్రహ పరిసరాలను శుభ్రం చేయించారు. త్వరితగతిన స్పందించిన పురపాలక కమిషనర్ కు గాంధీ చౌక్ పరిసర ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## చీకటి కార్తీక్‌కు మంత్రి పొంగులేటి అభినందన

### పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకం

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచన



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 19: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని చీకటి కార్తీక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ ను మంత్రి పొంగులేటి అభినందించారు. పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి సూచించారు.




## 10 సంవత్సరాల నిరీక్షణ ఫలించిన వేళ డ్రైనేజ్ కాలువ నిర్మాణం

### వడ్డెర కాలనీ ఇబ్బంది చూసి డ్రైనేజ్ కాలువను నిర్మాణం చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి హుస్నాబాద్ ప్రతి నిధి సిద్దిపేట జిల్లా : అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలోని వడ్డెర కాలనీలో గత పది సంవత్సరాలుగా మురికి కాలువ లేక అనేక ఇక్కట్లు పడుతున్నారు..దీనిపై స్పందించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాంద్రాల దాము, సీనియర్ నాయకులు కుంచం కనకయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా మురికి కాలువను మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు మాట్లాడుతూ.. మేము మురికి కాలువ కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డామని, చివరికి పొన్నం ప్రభాకర్ మాకు కాలువను మంజూరు చేయించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.. ఈ కాలువ లేకముందు ఎక్కడి నీళ్లు అక్కడే చేరి దోమలు ఇబ్బంది పెట్టేవని, మురికి నీళ్ల వల్ల జ్వరాలతో చాలా బాధపడ్డామని అన్నారు. మా ఏళ్ల కల ఈ మురికి కాలువ నిర్మాణం ద్వారా నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.. అంతేకాకుండా మా కాలనీలో కొన్ని కరెంటు సమస్యలు కూడా ఉన్నాయని వాటిని కూడా త్వరలోనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

## పిడిఎఫ్ స్వాధీనం

### కేసు నమోదు చేసిన ఎస్ఐ గణేష్



ముస్తాబాద్ /రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే ప్రతినిధి/ మెంగని రాజు/ ఫిబ్రవరి,19: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలానికి చెందిన ఆనరాశి శేఖర్ , గంధ సత్యనారాయణ లు గ్రామాలలో తిరుగుతూ పిడిఎస్ బియ్యం సేకరించి అధిక ధరకు డొక్క ప్రవీణ్‌కు అమ్ముటకు మొర్రాయిపల్లి శివారు లో డంప్ చేసిన12 కింటల్లా పిడిఎస్ రేషన్ బియ్యం ను మరియు వాటిని తరలించిన ఒక ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.